

డోర్నకల్ : బంకట్‌సింగ్‌తండాలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



నర్సింహులపేట : అజ్మీరాతండాలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న
- బీఆర్‌ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం

డోర్నకల్, నవంబర్ 1 : ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని బంకట్ సింగ్ తండా, ఎర్రమట్టి తండా, ట్రంక్ తండాల్లో ఇంటింటికి సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రెడ్యా నాయక్ మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశారన్నారు. మున్సిపాలిటీ తండాల్లో తాగు నీరు, సైడ్ డ్రైనేజీలు, సీసీ రోడ్లు నిర్మించామన్నారు. అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న రెడ్యా నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తొమ్మిదిన్నరేండ్లలో రాష్ర్టాన్ని సీఎం కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారన్నారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలు రెడ్యా నాయక్ గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వాంకుడోత్ సుజాత, ఎస్టీ సెల్ నాయకులు ధరావత్ కృష్ణ, బోడ హరిలాల్, శంకర్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

**తండాల అభివృద్ధి కోసం బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి**

నర్సింహులపేట : డోర్నకల్ నియోజకవర్గంలో తండాల అభివృద్ధి కోసం రెడ్యానాయక్‌ను గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకుడు బానోత్ వీరన్న కోరారు. బుధవారం మండలంలోని అజ్మీరాతండా జీపీ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని తండాల్లో తారురోడ్డు సౌకర్యం ఏర్పాటు చేసిన ఘనత రెడ్యానాయక్‌కే దక్కిందన్నారు. వ్యవసాయానికి 24 గంటల కరెంట్‌తో పాటు, రైతుబంధు, రైతు బీమా అందరికి అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అజ్మీరా నెహ్రూ, గ్రామ అధ్యక్షుడు వీరన్న, నాయకులు చన్ను, యూత్ సభ్యులు బద్రూ, రామ్మూర్తి, సోను, లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.



వెంకటచారితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

## స్వరాష్ట్ర సాధనలో విశ్వబ్రాహ్మణుల కృషి భేష్

**ఎమ్మెల్యే రెడ్యానాయక్**

మరిపెడ, నవంబర్ 1 : స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో విశ్వ బ్రాహ్మణుల పాత్ర విశేషమైనదని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా నాయకుడు కంత్రోజు వెంకటచారిని ఎమ్మెల్యే కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్, తొలి అమరుడు శ్రీకాంతాచారి పాత్ర ఎనలేనిదన్నారు. ప్రభుత్వం విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఇటీవల విశ్వబ్రాహ్మణులకు బీసీ బంధు పథకం ద్వారా రూ.1లక్ష చొప్పున అందజేసినట్లు తెలిపారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలో విశ్వకర్మ భవన్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని వెంకటచారి ఎమ్మెల్యే విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, మక్సుద్, చంద్రశేఖరచారి, తొట్టి సత్యం తదితరులు పాల్గొన్నారు.



వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎస్సై సంతోష్‌కుమార్

## నిషేధిత వస్తువులు రవాణా చేయొద్దు

**ఎస్సై సంతోష్‌కుమార్**

చిన్నగూడూరు, నవంబర్ 1 : నిషేధిత వస్తువులు రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై సంతోష్‌కుమార్ అన్నారు. చిన్నగూడూరు–మహబూబాబాద్ రహదారిపై బుధవారం పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అనుమతి లేకుండా పెద్ద మొత్తంలో డబ్బు, మద్యం తరలిస్తే చర్యలు తప్పవన్నారు. వాహన ధ్రువపత్రాలను తమవెంట తెచ్చుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపొద్దన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ద్రోహులు పోతే నష్టమేమీ లేదు

**బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి**

నెల్లికుదురు, నవంబర్ 1 : వావిలాల గ్రామానికి చెందిన గోగుల మల్లయ్య, మునిగలవీడు పట్నంశెట్టి నాగరాజుతో పాటు మరికొంతమంది బీఆర్‌ఎస్‌కు రాజీనామ చేస్తున్నట్లు ప్రకటించడం విడ్డూరంగా ఉందని, దీనివల్ల పార్టీకి నష్టమేమి లేదని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి అన్నారు. మునిగలవీడులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవిలతో కలిసి మాట్లాడారు. వారు బీఆర్‌ఎస్ ముసుగులో ఉండి పార్టీకి ద్రోహం చేశారన్నారు. పార్టీ బలోపేతంగా ఉన్నదన్నారు. ఈసారి మండలంలో బీఆర్‌ఎస్‌కు 10 వేలకు పైగా మెజార్టీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మానుకోటలో గులాబీ జెండా ఎగరడాన్ని ఎవ్వరూ ఆపలేరన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్, సర్పంచ్ నవీన్‌రావు, కాసం వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీరామగిరి సొసైటీ చైర్మన్ గుండా వెంకన్న, ఏఎంసీ వైస్ చైర్మన్ విజయ్‌యాదవ్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు పులి రామచంద్రు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు భీముడు, యాసం రమేశ్ పాల్గొన్నారు.

## విగ్రహాల ప్రతిష్ఠాపన

కాశీబుగ్గ, నవంబర్ 1: నర్సంపేట రోడ్డులోని సంరక్ష సూపర్ స్పెషాలిటీ దవాఖాన ప్రాంగణంలో బుధవారం సిద్ధిగణపతి, అభయాంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అలాగే, గణపతిపూజ, పుణ్యాహారతి, పంచగవ్యపాసన, నవగ్రహారాధన, సర్వతోభద్ర మండల పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు పోలా నటరాజ్, దిడ్డి శ్రవణ్‌కుమార్, తిరుపతిరెడ్డి, ఉషారాణి, బందెల మోహన్‌రావు, రాంపెల్లి శ్రవణ్‌కుమార్, శ్రీనివాస్ దుస్సా, మాధవి, సంధ్య, శ్రవణ్, అజిత్, రవీందర్, నవీన్, స్వప్నలత, పోలాశార్వాని పాల్గొన్నారు.



తోడేళ్లగూడెంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

## బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం

**మండల కో ఆప్షన్ షేక్ లాలూమియా**

డోర్నకల్, నవంబర్ 1 : బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమని పార్టీ మండల కో ఆప్షన్ షేక్ లాలూమియా అన్నారు. బుధవారం తోడేళ్లగూడెం గ్రామంలో మ్యానిఫెస్టో కరపత్రాలతో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరిస్తూ , విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజల ఆదరణ బీఆర్‌ఎస్ పార్టీకే ఉందన్నారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాల్లో రాష్ట్రం నంబర్‌వన్ స్థానంలో ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పగడాల అంజయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మన్మథరావు, ఉప సర్పంచ్ యలమద్ది పవన్, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు పిట్టల శ్రీను, పీఏసీఎస్ డైరెక్టర్ బిల్లకంటి రామ్మూర్తి, వార్డు సభ్యురాలు గౌసయ్య, బీఆర్‌ఎస్ నాయకులు తాళ్లూరి సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

# ‘ఎర్రబెల్లి’ గెలుపు కోసం కృషి చేయాలి

- జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు
- బీఆర్‌ఎస్ కార్యకర్తలతో సమావేశం

పాలకుర్తి, నవంబర్ 1 : పాలకుర్తి అసెంబ్లీ బీఆర్‌ఎస్ అభ్యర్థి, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు కోరారు. మండలంలో హట్యా తండాలో బుధవారం నిర్వహించిన బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన తండా ల్లో మౌలిక వసతులు కల్పించిన ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోసం గిరిజనులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి, కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో ఎర్రబెల్లి దయాకర్‌రావును గెలిపించాలన్నారు. సమావేశంలో ఎస్టీసెల్ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా వెంకన్న, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు పోశాల వెంకన్నగౌడ్, పెండ్లి మహేందర్, ఉపసర్పంచ్ ఉద్దమ్‌నాయక్, గర్వందుల మల్లేశ్, వెంకట్రాం, అజ్మీరా యాకన్న, లక్ష్మణ్, కున్సోతు చీనా పాల్గొన్నారు.



పాలకుర్తి : సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ శ్రీనివాస్‌రావు

**నర్సింగాపురంలో బీఆర్‌ఎస్ ప్రచారం..**

కొడకండ్ల : పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపుకోసం మండలంలోని నర్సింగాపురం గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని బుధవారం ప్రారంభించారు. సర్పంచ్ దండెంపల్లి శ్రీలత, బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీశ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరించారు. ప్రచారానికి అనూహ్య స్పందన వచ్చిందని ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు తెలిపారు. ప్రచారంలో వైస్ ఎంపీ వీరసోములు, ఉపసర్పంచ్ కప్పల శ్రీనివాస్, పనస రాజు, కప్పల రాజాలు, గోపాల్‌దాస్ భానుచందర్, దండెంపల్లి పెద్ద సోమయ్య, కొండ అంజయ్య, చిత్తలూరి వెంకటయ్య, పనస అశోక్, నూనెముంతల ఎల్లగౌడ్, ముత్యం భిక్షం, పనస యాకేశ్ పాల్గొన్నారు.



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి

## ప్రభుత్వ ఉపాధ్యాయుడి మృతి

దంతాలపల్లి, నవంబర్ 1 : మండలంలోని రామానుజపురం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు అక్కిరెడ్డి వెంకట్‌రెడ్డి బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు. మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో వెంకట్‌రెడ్డి విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన కుటుంబాన్ని పీఆర్టీయూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ వొలాద్రి ఉమా, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు, ఆర్బీఎస్ కోఆర్డినేటర్ వొలాద్రి మల్లారెడ్డి, పీఆర్టీయూ మండల నాయకులు పరామర్శించారు.